పరమపవిత్రమైన సత్యంకోసం!" అన్నాడు వాగురుస్తూ. "సత్యంకోసం అయితే మీరలా బాదనే బాదరు పిల్లాణ్ణి! సత్యం కోసం కానే కాదు" యని పత్యంగారిని అడ్డమైన చీవాట్లూ పెట్టారు అందఱూను.

సత్యం అపాళంగా వొక్క-ఎగురు ఎగిరాడు, నాలుగు పావులా కాసులూకూడా ఒక్క-సారి తన జేబులోంచి పడేలా: బాటనే దొర్లేలా!

"ఓరి! ఎంత "జంప్" జంపావురా! యని అందఱూ ఆశ్చర్యపోయారు. తండ్రి పత్యంగారు నిశ్చేష్టుడై చూచేడు!

.... .... .... .... ....

## అమ్మగారి రయిక

"కులాలన్నీ కలిసిపోయి తీరాలి!
పొలాలన్నీ ఉమ్మడిగా జరగాలి!
మఱి కుబేరులకు తావుల్లేవు
కోటి పడగలకు కోఱలు సున్నా!
కోటలు పేటలు కూలివారివి
ఐశ్వర్యం అనాది వాండ్లది!
కొన్నాళ్లలో 'గోల్డెన్ ఏజ్'—
కూడూ గుడ్డా కారుగెరాజ్
కొందఱికే కేకా దండఱికీ."

ఇలా పాట పాడుకుంటూ కేకలు వేసికొంటూ పెద్ద ప్రొసెషన్!

ఇసకేస్తే రాలనంత పెద్ద ప్రొసెషన్ ఎఱ్ఱ జండాలతో చిఱ్ఱు బుఱ్ఱుమంటూ, కొడవళ్ళ గొడ్డళ్ళ గునపాల చిత్రాల 'కో' అని పిస్తూ, సాగిస్తున్నారు ఒక రెండువేల జనం.

జమీందార్ సామినేని పిళ్ళ జగ్రున ఆ ప్రొసెషన్ మధ్య నుంచి జగ్రిగొడ్డులా తన కారును నడిపించుకు పోయాడు. అత డొకళ్ళమీదకు కారు పోనియ్యలేదు. అతని కారుమీద వాకళ్లు చెయ్యియ్యలేదు. ఆ కారు నిగారింపులో రెండువేల జనం బొమ్మల్లా ఆగిపోయినారు. అతని కళ్ళద్దాల లోతట్టుకూడా వాళ్ళల్లో కొందఱు కొందఱు ప్రతిబింబా లూనిన వాళ్ళయినారు. అతని మనస్సులో ఇంతకూ నిల్చినవారెవ్వరో ఆ రెండువేల మందిలోనూ ?

ఎవళ్ళూ నిలిచినట్టు కనబడదు, యతని కళ్ళల్లో—అతని మనః కేంద్రీకరణమంతా చెవుల ద్వారానే జరిగింది ఆ పొద్దు.

తిన్నగా కారును రస్తా చివరకు గొంపోయి అక్కడ కారుదిగి, ఒంటిగా ఒక ఏరు ప్రక్కనే నడక తీసికొంటూ, నాటి ప్రొసెషన్‌లో విన్న నాలుగు ముక్కలు పునశ్చరణ గావించుకో దొడగాడు. పునశ్చరణతో ఇలా బుద్ధిపూర్వకమైన ఆలోచనలో పడ్డాడు, "పాటకపు జనమే చెమటో డొస్తారని ప్రభువులు చెమ టోడ్చరని వాళ్ళెందు కనుకోవాలి? నామట్టుకు నేను బంతాట ఆడు తోనో గుఱ్ఱపు సవారిచేస్తూనో మితిలేని చెమట రోజూ వోడుస్తాను. కూలిపని చేసేవాళ్ళే చెమటోడుస్తారని వాళ్లెందు కనుకోవాలి? పాల కులు కూడా పనిముట్లతో పనిచేస్తారే ? నా మట్టుకు నేను రోజూ నా పూలతోటలోని మొక్కల మొదళ్లు త్రవ్వి వాటి కేతమెత్తి నీరు తోడుతాను. ఆ మాటకొస్తే నే నెటువంటి మెత్తని సీటు మీద కూర్చుంటానో యంతకంటె మెత్తని సీటుమీద నా డ్రైవరు కూర్చుంటాడు. ఒక్కొక్కప్పు డతగాణ్ణి విశాలమైన వెనక సీటుమీద కూర్చోపెట్టి నేనే చోదన చక్రంచేత త్రిప్పి కారు

నడుపుతో వుంటాను" అని యిలా సామినేనిపిళ్ళ, దిజమిం దార్, అనుకుంటూ ఒక అరమైలు ఏటి యొద్దే నడవడంలో, అతని కాలు చటాల్న ఒక రాతిని తప్పించుకోవలసి వచ్చింది.

రాయి చాకిరేవు రాయి. ఏరు కొంచెం వెనక్కి వెళ్ళ డంచేతే దారిలో కొచ్చింది అది. దాన్ని తప్పకు కొంచెం ఎగు వుకు మెట్టేలో, ఒక చాకెత, ఎక్కణ్ణుంచి వచ్చిందా దాని కా సొగసు యని అందఱూ యనుకునేటంతటి కుఱ్ఱ యందక త్తె! రయిక తొడుక్కుంటూ అయ్యగారికి కనిపించింది.

సామినేని పిళ్ళ రజకరాగిణి వంక యదోలా చూశాడు. అది, ఆ అంగన, సగ మెక్కించుకున్న రయికతోనే "అంత అలాసూణ్ణక్కర్లేదు తమరు. ఇది అమ్మగారి రయికేనండి!" అంది అమాయక మందహాసంతో.

జమీందారు చింతాకంత ముఖం చేసుకుని ఏటివంక చూశాడు. ఏటిలో చాకలివాడు తన ముఖం కందగడ్డ గావించుకు బల్ల ఎత్తి, కొత్త రేవుకై కుదేసుకుంటూ వున్నాడు.

జమీందారు "ఆ రాయి ఎక్కడిదిరా?" యని అడిగాడు వాణ్ణి, తన యింటి చాకలిగా గుర్తించి, వాడు "మన కొండ దండి!" అన్నాడు కోటి పిడుగు లుఱిమినట్లు.

దాని సామ్యవాద సుందర మందహాసానికీ, వీని సామ్య వాద దుర్భర మహా క్రోధానికీ జమాఖర్చు తేల్చుకుంటూ సామి నేని పిళ్ళ నాటి సాయంకాలం ఇంకా సరిగా పూర్తి సంధ్య పడకమునుపే చఱచఱా తన కారు దగ్గఱకు చక్కాపోయాడు.

స మా ప్త ము.